# దేవునితో నా దైనిక నడక
# 7

## విధేయత

దేవుని కొరకు ఒకడు తీసికొనే గొప్ప స్వయం నిర్ణయమే విధేయత. దైనిక నడక విధేయత నడకైయుంది. క్రమబద్ధమైన జీవితానికి, ఎక్కువ లోబడే జీవితానికి, ఎక్కువ ఫలభరితమైన జీవితానికి ప్రభువైన యేసు పిలుపునిచ్చాడు. దేవుడు ఉద్రేక కర్మమైనదాన్ని కోరడం లేదు; ఆయనకు విధేయత కావాలి. ఆత్మ సంబంధమైన భక్తి అనేది కేవలం దేవునికి విధేయతతో కూడినదైయుంది.

మన పాఠశాలలలో జరిగే అక్రమాలు మనకు దిగ్భ్రమ కలిగిస్తాయి. జవాబు పోలీసువారు, మెటల్ డిటెక్టర్స్ లేక తుపాకీ చట్టమే కాదు; కానీ లోబడుటయే దానికి జవాబు. నడిపించగోరితే ఒకడు లోబడ నేర్చుకోవాలి. నడిపించడానికి ఒకనికి యోగ్యత కావాలంటే అతడు అనుసరించాలి. ఒకడు లోబడ నేర్చుకోవాలి. లోబడడానికి మనం మన పిల్లలకు నేర్పించాలి (ఎఫెసీ. 6:1; 1 పేతురు 1:14). విధేయత లేకుంటే కేవలం దౌర్జన్యం, అరాజకమే ఉంటుంది. *America's Problem Is Corrective Discipline* అనే తన క్రొత్త పుస్తకానికి ప్రోత్సాహ మిమ్మని, యిటీవల ఒక మోదరనిస్ట్ డెల్లాస్, టెక్సాస్‌ను దర్శించాడు. క్రమశిక్షణయే సమస్య అని అతడు నమ్ముతాడు! పిల్లలు కరెక్షన్ లేకుండా పెంచబడాలని అతడు ప్రకటించాడు! మనం తిరిగి "ఓనర్ మేన్యూల్" (బైబిలు) వద్దకే రావాలి. "బాలుని హృదయములో మూఢత్వము స్వాభావికముగా పుట్టును. శిక్షాదండము దానిని దానిలో నుండి తోలివేయును" (సామె. 22:15). "బెత్తము వాడనివాడు తన కుమారునికి విరోధి; కుమారుని ప్రేమించువాడు వానిని శిక్షించును" (సామె. 13:24). "బెత్తం వాడకు, బిడ్డను పాడుచేయ్" అని బైబిలుపై ఆధారపడిన ఒక సామెత ఆధారం మీద నేను పెంచబడ్డాను. శిక్ష ప్రేమించక పోవడం కాదు; అది ప్రేమించడమే.

ప్రభువైన యేసుకు "వినడం" అన్నా "లోబడడమన్నా" ఒకే మాట. లోబడేవరకు నీవు నిజంగానే వినవు. "బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వును అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము" (1 సమూ. 15:22బి). "లోబడుట" అనేదానికి గ్రీకు పదం – (ఒకని) "క్రింద విను" అనే అర్థం నిస్తుందట. "విధేయత" అనే పదం లాటిన్ మూలంనుండి వచ్చినట్టు, దాని అర్థం "ఆలకించడం" అన్నట్టును నేను చెప్పబడ్డాను. జీవితంలో కొన్ని గొప్ప సూత్రాలు నేర్పింపబడడం వీలుపడదు. అయినా వాటిని నేర్చుకోవలసిందే – కనికరము, సంతుష్టి, ఓర్పు లాటివి. శ్రమలో యేసు విధేయత "నేర్చుకొనినట్టు" హెబ్రీ. 5:7–9 తెలుపుతుంది. సిలువ బలికంటె మిన్నయైనదని ఈ లేఖన భాగము తెలుపుతోంది; అది విధేయత (ఫిలిప్పీ. 2:8 చూడు).

బైబిలు విధేయత మూడు విషయాలతో కూడినదైయుంది:

(1) **లోబరచుకొనడం.** పన్నెండేండ్ల ప్రాయంలో, యేసు యెరూషలేమునకు తిరిగి వచ్చి, తన తల్లిదండ్రులకు లోబడియుండెను (లూకా 2:51). ఒకనికి దేవునియెడల సరియైన స్వభావ లక్షణము కలిగియున్నట్టయితే, ఆయనకు లోబడడంలో అతనికి ఏ విధమైన సమస్యయు ఉండదు.

(2) **నమ్మిక** "నమ్మి లోబడు" అని గొప్ప కీర్తన అంటుంది. దేవుడు నమ్మదగినవాడు. బైబిలు సంబంధమైన విశ్వాసమన్నా విధేయత అన్నా ఒక్కటే. అవిశ్వాసము అవిధేయతయు ఒక్కటే (హెబ్రీ. 3:12-4:11). మనం మనుష్యులకు లోబడడంకంటె దేవునికి లోబడాలి (అపొ. 5:29). **దేవుడు ఏమి చేయమన్నాడో చేయి ... ఆయన ఏ ఉద్దేశంతో చేయమన్నాడో చేయి ... దేవుడు చెప్పాడు గనుక చేయి.**

(3) **సంపూర్ణ విధేయత.** పాక్షికమైన విధేయత అవిధేయతయే. (అమాలేకీయులను లయపరచడంలో సౌలు యొక్క పాక్షికమైన విధేయత చూడు; 1 సమూ. 15:7-26.) అది దేవుని ఉద్దేశమైనప్పుడు ఒక ఉద్దేశం సదుద్దేశమే. అక్షరాల చట్టానికి లోబడకుండ చట్టం యొక్క స్వభావానికి లోబడనొల్లపడదు. ఏదో యొకదానికి లోబడడం అవిధేయతయే.

## క్రమశిక్షణ మరియు బాధ్యత

క్రమశిక్షణ దేవుని స్వభావంలోనే ఉంది. దైనిక నడక దీర్ఘకాలం ఉండేది, వేగంగా పరుగెత్తేది కాదు. యేసుతో మనం కాలం గడిపేవారమని యితరులకు తెలియవస్తుందా? మన దైవశాస్త్రమే మన జీవిత చరిత్ర కావాలి. మన దైనిక నడక వ్యక్తిగతమైన దైనిక ఎత్తు కాదు! దేనికొరకు మనం పని చేయమో దానికొరకు ప్రార్థించడానికి మనకు ఎంత ధైర్యం! క్రమశిక్షణ లేకుంటే ఎంత నైపుణ్యమైనా తలాంతైనా పతనమౌతుంది. పట్టుదల స్థానాన్ని ఏదీ తీసికోలేదు. క్రమశిక్షణ అంత సులభమేమీకాదు. ప్రభువైన యేసు తన జీవితాన్ని జీవించడంవలన కాక తన జీవితాన్ని సమర్పించడంవలన డామినేట్ చేశాడు.

లోబరచుకొనడం, విధేయత, క్రమశిక్షణ, మరియు బాధ్యత అనేవి నేటి సమాజంలో కోల్పోయాయి. లూకా 17:7-10లో బాధ్యతను గూర్చిన చిన్న ఉపమానాన్ని ప్రభువు బోధించాడు. ఆయన మనకు దిగ్భ్రమ కలిగించడంలో ఎన్నడు మానుకోలేదు. యజమానుడు (ప్రభువు) ఆలోచన లేకయున్నాడు. "బాధ్యతను గూర్చి" యిది కఠినమైన ఉపమానమైయుంది. మిలిటరీలో, ఆటల్లో, కుటుంబంలో, ఒకని వృత్తిలో – అవును, జీవితంలో కూడా – ఆరంభపు పాయింట్ బాధ్యత. ఆత్మ సంబంధమైన భక్తి యింకను ముందుకు సాగవలసి ఉంటుంది. బాధ్యత ఫలితం మరింత బాధ్యత నెత్తుకోడమే. తాను దీనావస్థలో ఉన్నప్పుడు బాగా పనిచేసేవాడే వృత్తి నవలంభించిన వాడు.

> "నేను నిద్రించి జీవితం రమ్యమైనదని కలగన్నాను,
> కాని నేను మేల్కొని జీవితం బాధ్యత అని కనుగొన్నాను."

# ప్రేమ

## (1 కొరింథీ. 13)

"ఉపదేశసారమేదనగా, పవిత్ర హృదయమునుండియు, మంచి మనస్సాక్షి నుండియు నిష్కపటమైన విశ్వాసమునుండియు కలుగు ప్రేమయే" (1 తిమోతి 1:5).

"మన ఉపదేశ సారము ప్రేమ ..." (1 తిమోతి 1:5). జీవితంలోను, క్రైస్తవ్యంలోను ప్రేమ చిట్ట చివరి ఉపకారమైయుంది. "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే" (1 కొరింథీ. 13:13). "... ఇదియు గాక సర్వోత్తమమైన మార్గమును మీకు చూపుచున్నాను" (1 కొరింథీ. 12:31). సర్వోత్తమమైన మార్గము ప్రేమయే. ప్రేమ క్రైస్తవ్యంతో కూడ చేర్చబడియుంది. నీవు ప్రేమను ఎన్నడు బుద్ధిజం, హిందూ యిజం, ఇస్లాం లేక న్యూ ఏజి-యిజంతో కన్‌ఫ్యూజ్ చేయవద్దు. దేవుడు ప్రేమమైయున్నాడు (1 యోహాను 4:8, 16). యోహాను 3:16ను "బైబిల్ సువర్ణ వాక్యం" అని తరచుగా అంటారు: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." దేవుడు మనం విశ్వసించు ఆబ్జెక్ట్‌యి ఉన్నాడు. దేవుడు మన నిరీక్షణకు మూలమైయున్నాడు; అయితే దేవుడు ప్రేమయైయున్నాడు "ప్రేమ కృపలన్నిటికి రాణి: దాని మూలం దేవుడు. దాని ప్రమాణం యేసు. దాని కొలపరిమాణం కల్వరి. దాని పరిచర్య విశ్వాసం. దాని పరీక్ష విధేయత" అని ఎవరో అన్నారు. ప్రేమ మనలను హెచ్చయిన ప్రమాణాలకు పిలుపునిస్తుంది – దేవుని గుణాతిశయమునకు దేవుడు మొదటిగా మనలను ప్రేమించినందున మనం ప్రేమిస్తున్నాం (1 యోహాను 4:10, 11, 19). ప్రేమించడమంటే దేవుని ఎరగడం ప్రేమించ లేదంటే ఎరగలేదని అర్థం (1 యోహాను 4:7, 8). దేవుడు మనలను ఎలా ట్రీట్ చేస్తున్నాడో అనే అవగాహనను బట్టి యితరులను మనం ట్రీట్ చేయ నేర్చుకుంటాం. నీవు ఏమి చేస్తావో వారికి చెప్పక మునుపు దేవుడు ఏమి చేశాడో చెప్పు.

### ప్రేమ అభ్యాస సంబంధమయ్యింది

దేవునితో మన దైనిక నడక ప్రేమలో నడచుటయైయుంది. కల్వరికి ముందు పేతురు ప్రభువును ఎరుగనని ముమ్మారు అన్నాడు. దీనికి అతడు ఏడ్చాడు (లూకా 22:62). దీనిని యేసు ఎలా చేపట్టాడు? ఆయన పేతురును ఎలా పునరుద్ధరించాడు? యోహాను 21 చదువు. యేసు అదే ప్రశ్న పేతురును ముమ్మారు అడిగాడు: "నీవు నన్ను ప్రేమిస్తున్నావా?"

ఇది పేతురును ముక్కలు చేసింది! యేసు అతన్ని దోషిగా తీర్చలేదు, భయపెట్టలేదు లేక శిక్షించలేదు. ఆదివారం సంఘ కూడికలో కొంత సొమ్ము యిమ్మని అతనికి చెప్పలేదు. అది బహు సులభంగా ఉండేదే. "నీవు నన్ను ప్రేమిస్తున్నావా?" ఇది జీవితపు ప్రశ్న: మనం నిజంగా యేసును ప్రేమిస్తున్నామా? ప్రశ్న పేతురుని యిబ్బందిలో పెట్టింది; ఇది మనలను సమానంగా బాధిస్తుంది. మనం ప్రేమయందు పెంపారు తున్నామా? "మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురు" అని ప్రభువు పలికాడు (యోహాను 13:34, 35). "శిష్యత్వానికి గురుతుగా ప్రభువు ప్రేమను తగిలించాడు." ప్రేమ క్రొత్తది కాదు. యేసు ప్రేమించినట్టు ప్రేమించడం అనేది క్రొత్తది. దైవశాస్త్రంలో తాను వ్రాసిన సమస్తాన్ని కొద్ది మాటల్లో సంక్షిప్తం చేయుమని కర్ల్ బార్త్‌ని అడిగారు. అతడు "యేసు నన్ను ప్రేమిస్తున్నాడని బైబిలు నాకు చెప్పింది గనుక దానిని నేను ఎరుగుదును" అని సమగ్రంగా తెలిపాడు.[1] 1 కొరింథీ. 13:4-8లో పౌలు ప్రేమను వర్ణించాడు. అతని మాటలు సమానంగా ప్రభువును కూడా వర్ణించాయి. అవి మనలను కూడా వర్ణించాలి.

ప్రభువు ప్రేమించినట్టుగా వివాహపు దంపతులు ప్రేమించుకోవాలని పౌలు తెలిపాడు (ఎఫెసీ. 5:25-33). ఇంక మన పతనాలు "ప్రేమ పతనాలే." మనం సహోదరులను ప్రేమింప బద్ధులమైయున్నాం (రోమా 12:9, 10; 1 థెస్స. 4:9; హెబ్రీ. 13:1; 1 పేతురు 1:22; 2:17; 1 యోహాను 4:7; 3:11; 4:11; 2 యోహాను 5). మనం మన పొరుగువారిని ప్రేమించాలి (మత్తయి 22:34-40; రోమా 13:8-10). కన్పించు తున్న సహోదరులను ప్రేమించకుండ కన్పించని దేవుని మనం ఎలా ప్రేమించగలం (1 యోహాను 4:19-21)? దేవునితో మనకుండే ప్రేమ బాంధవ్యమే మన జీవితంలో దైనిక నడకకు బహు కీలకమైన సూత్రమైయుంది. ద్వేషం జయించినప్పటికంటె, ప్రేమ ఓడిపోయినప్పుడు ఎక్కువ శక్తి కలుగుతుంది.

క్రీస్తు ప్రేమ మనలను వశపరచుకొంటుంది (2 కొరింథీ. 5:14). క్రీస్తు ప్రేమ మనకు మనస్సు కలిగించక పోయినట్టయితే, మరేది కలిగిస్తుంది? దేవుని ప్రేమ పరిశుద్ధాత్మవలన కుమ్మరింపబడింది (రోమా 5:5-8). క్రైస్తవ్యం "ప్రేమవలన కార్య సాధకమగు విశ్వాసం" వద్దకు వచ్చి చేరింది (గలతీ. 5:6). ద్రాక్షవల్లి తీగెలు అనే ఉపమానంలో – "నాయందు నిలిచియుండుడి,"; "నా మాటలు మీయందు నిలిచియుండిన యెడల,"; "నా ప్రేమయందు నిలిచియుండుడి" (యోహాను 15:1-13) అని ప్రభువు తెలియజేశాడు. ప్రేమ ధర్మశాస్త్రమును నెరవేర్చును (రోమా 13:10). ప్రేమకు ఆమ్లపు పరీక్ష విధేయత. "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు" (యోహాను 14:15; 23 వ. చూడు). క్రైస్తవ జీవితం ఎన్నడు సులభంగా ఉండదు, ఎల్లప్పుడు సంతోషంగా ఉండదు, కాని అది ప్రేమలో జీవిస్తుంది.

చరిత్రలో ఎన్నడును ఆయన బోధలు అలక్ష్యం చేయబడి, యేసును తరచుగా ప్రస్తావించబడినట్టు లేదు. యేసునందు విశ్వాసముంచడమంటే, ఆయన నమ్మింది ఆయన బోధించింది నమ్మడమే. క్రీస్తు ప్రేమ క్రీస్తు సిలువలో కన్పిస్తుంది. బైబిలు ప్రేమ "కఠినమైన

ప్రేమ." క్రమశిక్షణ దేవుని స్వభావమైయుంది. మన ప్రేమగల దేవుడు యిస్తాడు, బలి చేస్తాడు. మిగిలిపోయేది యికను ప్రేమయే. "ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల, తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును" (మత్తయి 16:24, 25).

ప్రేమ శాశ్వత కాలముండును (1 కొరింథీ. 13:8)! ఎలాటి ప్రతిపాదన అది! ప్రేమ విఫలం కాదు; ప్రేమను మనం విఫలం చేస్తాం. "దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు" (1 యోహాను 4:16బి).

## ప్రేమ అనగానేమి?

ప్రేమపై లోకం వెర్రెక్కిపోయింది. ప్రేమ – ప్రేమ – ప్రేమ! "నేడు లోకానికి కావలసింది ప్రేమ, తియ్యని ప్రేమ" అని ఒక పాట అంటుంది. ప్రేమ ప్రతిదానికి జవాబైయుంది. రాత్రి పగలు దాని గూర్చి వింటావ్. ప్రేమ ఎక్కడుంది? లోకం పోరాటంలో ఉంది; ఉద్రేకం ప్రబలుతుంది, లోకం అపాయకరంగా మారిపోతుంది! విడాకులు విస్తృతంగా యివ్వబడుతున్నాయి. నాస్తికుల మధ్యకన్న సంఘ సభ్యుల మధ్యయే ఎక్కువ విడాకులు జరుగుతున్నట్టు ఒక లెక్కలో తేలింది! పిల్లల నింద, డ్రగ్స్, నేరం, కాల్పులు, ...ప్రేమ. అది ప్రతిచోట ఉన్నట్టయితే దీనినంతటిని సద్దణగజేసేదే! అవినీతి, సిగ్గుమాలిన తనం, వగైరాలు విస్తరించుతున్నాయి. గౌరవపు నిచ్చెనపై సువార్తికులు రాజకీయ నాయకులకంటె ఒకే మెట్టు ఎత్తుగా ఉన్నారు! ప్రేమ జవాబే కాని ప్రేమ ఆచరింపబడడం లేదే.

ప్రేమ అంటే ఏమి? "నిజమైన ప్రేమ అంటే ఏమి?" అని అడిగినప్పుడు విషయం తేటగా ఉంటుంది. నేను జవాబు కోరుతున్నాను! ఆలోచించు, మాటలతో చెప్పు క్లుప్తీకరించు. ప్రేమ అంటే ఏమో నాకు చెప్పు! నీవు దాన్ని గూర్చి ఎన్నడు ఆలోచింపలేదా? ప్రేమ నిజంగా ఏమిటో మన నాగరికతకు ఏమీ తెలిసినట్టు లేదు! సంఘం ఏమైనా మేలుగా ఉందా? మనం మోసగించబడ్డాం. అదేమో బోధింపబడకుండ ప్రేమ మనకు బోధింపబడింది. ప్రేమ అంటే ఏమో నాకు తెలియకపోతే, నీవు దాన్ని ఎలా కలిగి ఉండగలవు, ఎలా అభ్యసింపగలవు, ఎలా జీవించగలవు? నిజమైన ప్రేమ ఎలా ఉంటుంది? నిజమైన ప్రేమ ఏమి చేస్తుంది? నిజమైన ప్రేమ ఏమి చేయదు? ఈ ప్రశ్నలు యథార్థంగాను బైబిలు సంబంధంగా చర్చించబడాలి. తప్పుడు ప్రేమ చెడ్డవాటిని మరింత చెడ్డగా మాత్రమే చేయగలదు.

ప్రేమలో పెంపారుట "దేవుని ప్రశ్న." ప్రేమను అర్థం చేసికోవాలంటే దేవుని అర్థం చేసికోవాలి. దేవుడు ప్రేమయైయున్నాడు గాని ప్రేమ దేవుడైయుండలేదు! ప్రేమ మనకు విగ్రహరూపంగా మారకూడదు. ప్రేమ దేవతయైనప్పుడు, అది దయ్యమే ఔతుంది. ప్రేమ ఎన్నడు దేవునితో పోటీపడకూడదు. మన నాగరికత, దాని సహజమైన స్వభావాన్ని బట్టి – ఏకైక, సర్వాన్ని చుట్టివచ్చే అధికారం అన్న భావాన్ని వ్యతిరేకిస్తుంది. దేవుడు యిక ఎన్నడు "ఇశ్రాయేలు పరిశుద్ధుడు కాడు." ఒక భాగం సత్యాన్ని సత్యమంతటిగా చేసే ప్రేమ విగ్రహారాధన ఔతుంది. మనకు అనుకూలంగా ప్రేమను నిర్వచించుకొన్నట్టయితే, దేవుని

మనకు అనుకూలంగా నిర్వచించుకున్నవారమౌతాం. రెండువేల సంవత్సరాల తరువాత, దేవుని విషయంలోను, ప్రేమ విషయంలోను క్రైస్తవులు నిపుణులైయుండాలి.

బైబిలు ప్రేమ ఉద్వేగంతో కూడిన ప్రేమ కాదు. గ్రీకు పదం *agape*. అది చిత్తంనుండి వస్తుంది. అది కోరుకున్నది; తీర్మానించుకున్నది, సమర్పణయైయుంది. బైబిలు ప్రేమ ఆజ్ఞాపించబడింది. ఉద్వేగ సంబంధమైన ప్రేమ ఆజ్ఞాపింపబడలేదు. ఇతరులను మనం ప్రేమించవలసింది వారు ఎవరైయున్నందుకు కాదు – మనం ఏమైయున్నామో అందుకు. శత్రువులను సహితం ప్రేమించవలసిందిగా క్రైస్తవులు ఆదేశింపబడ్డారు (మత్తయి 5:44). ప్రేమను ఎన్నడు సెంటిమెంటల్ నాన్‌సెన్స్‌గా చేయవద్దు. ప్రేమను ఎన్నడు సహనంగా అర్థం చేసికోవద్దు. ఎన్నడు (బోనుల్లో) ఉచ్చుల్లో పడవద్దు: "నీవు నన్ను ప్రేమించినట్టయితే నా ప్రవర్తనకు ఆమోద ముద్ర వేస్తావు."; "నీవు నన్ను ప్రేమించినట్టయితే, నీవు నాతో ఏకీభవిస్తావ్."; "నీవు నన్ను ప్రేమించినట్టయితే నన్ను యిష్టం వచ్చినట్టు తిరగనిస్తావు" అనేది ప్రేమ కాదు. ఇది ప్రేమను లైసెన్సుకు మార్చుతుంది. బైబిలు సంబంధమైన ప్రేమ ఇష్టాలను ఫీలింగ్స్‌ను, ఇచ్ఛలను, మదపు ఆకలిని కలిగియుంటుంది. బైబిలు ప్రేమ "అనుభవం" కాదు. సహోదరులు కలిసి ప్రేమించి జీవించేదెలాగో నేర్చుకొనడానికి సంఘము లెబొరెటరీ అయ్యుండాలి. సాతానునుండి మనలను రక్షించడానికి మాత్రమే గాక, మనలను మనలనుండి కూడా రక్షించడానికి సంఘం ఉంది. మనకు అత్యంత గొప్ప భాగ్యము – "ప్రేమ గలిగి సత్యము చెప్పడం" (ఎఫెసీ. 4:15).

## ప్రేమ యొక్క ప్రాధాన్యతలు

ప్రేమను తెలివి తక్కువ తనానికి ప్రజలు నేడు మార్చడం మాత్రమే గాక, ప్రేమ యొక్క ప్రాధాన్యతలను కూడా వారు గ్రహించుకోలేకపోయారు:

1. దేవుడు
2. కుటుంబం
3. తాను
4. ఇతరులు
5. శత్రువులు

ఆజ్ఞాతిక్రమము పాపం (1 యోహాను 3:4; రోమా 4:15 చూడు), తప్పుగా పెట్టబడిన ప్రాధాన్యతలు కూడా పాపమే. మన బాధల్లో ఎక్కువ భాగం నేరాలు చేసినందున వచ్చినవి కాదు; మంచివి తప్పుడు స్థానాల్లో పెట్టినందున ఏర్పడ్డవే. నెంబరు 1 దేవుడు: "– నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన **ప్రభువు**ను ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ" (మత్తయి 22:37, 38). మనమేమైయున్నామో మనకు ఏమి ఉందో దానంతటితో మనం దేవుని ప్రేమింపవలసియుంది. ప్రేమయే జవాబైయుంది. ఎందుకంటె అది మన ప్రాధాన్యతలను నిలుపుతుంది. "ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను

అన్నదమ్ములను అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు" (లూకా 14:26). ఆయన ప్రతిపాదన దిగ్భ్రమ కలిగిస్తుందా? అవును! ఇది అభ్యాసానికి సంబంధించిందా? అవును! ఇది ఉద్వేగానికి సంబంధించిన ప్రేమ/ద్వేషాలు కావు. కాని ఒకని కోరుకుంటే మరొకని నిరాకరించినట్టే.

నెంబర్ 1ని మూడో స్థానంలోగాని, నెంబర్ 5ని రెండులోగాని, లేదా నెంబర్ 3ని రెండులోగాని పెట్టవద్దు! పెద్దవాటిచేత చిన్నవి నిర్ణయించబడవలసియుంటుంది. మనం కుటుంబాన్ని రక్షింపవలసిందే (1 తిమోతి 5:8), కాని పిల్లలను విగ్రహాలుగా చేయకూడదు. కుటుంబంమీద దృష్టి నిలుపకు; దేవునిమీద నిలుపు. ప్రాధాన్యతల పోరాటాన్ని యిది పరిష్కరించుతుంది. కుటుంబం, తనకు, యితరులకు, శత్రువులకును మనం బాధ్యతగలవారమై ఉంటాం. ఇది జ్ఞానం. ప్రేమను ప్రేమల ప్రాధాన్యతలు భూమిమీద బహు ఆచరణ యోగ్యంగా చేస్తాయి. కొన్ని సార్లు మొదటి సంగతులు మొదట పెడతాం గాని తరువాత సంగతులు తరువాత పెట్టము. మన దైనిక నడకలో యిది మన దైనిక సమస్య.

## షరత్తులులేని ప్రేమ షరత్తులపై ఉంటుంది

ప్రేమ "లోపల" ఉంది; షరత్తులు లేని ప్రేమ "లోపల – లోపల – లోపల" ఉంది! మాటల ప్రదర్శనలు (ఆలోచన చూపుతుంది కాదు) లేకుండ ప్రేమ ఉండదు. అవును, దేవుడు ప్రేమయైయున్నాడు. దేవుని ప్రేమ సంపాదించుకునేదో, యోగ్యతపొందేదో, కొనగలిగేదో కాదు. దేవుడు అంతకంటె ఎక్కువగా మనలను ప్రేమించలేడు, అంతకు తక్కువగా మనలను ప్రేమించలేడు. అయోగ్యులు పొందే ప్రేమతో షరత్తులులేని ప్రేమతో తికమక చేయకు. మనం ఎవరిని ప్రేమించగలిగిన దానికంటెను మిన్నగా దేవుడు ప్రతి ఒక్కరిని ప్రేమిస్తాడు. దేవుని ప్రేమ రక్షణను ఉపదేశిస్తుంది లేక ప్రారంభిస్తుంది. దేవుని ప్రేమ దేవుని గొర్రెపిల్లను ఏర్పాటు చేసింది. తాము కోరినా కోరకున్నా రక్షణ పాపులకొరకు సిద్ధం చేయబడింది. పాపులపై యిది ఉపేక్షించుకున్న ప్రేమయైయుంది. మనం శాశ్వతంగా నశించిపోయాం, మనలను మనం రక్షించుకోలేని స్థితిలో నిలిచిపోయాం.

షరత్తులు లేని ప్రేమను షరత్తులు లేని సహవాసానికి తికమక చేయవద్దు. ఇంటనుండి తనకు యిష్టం వచ్చినట్టు పాపం చేయలేనన్న సంగతి లూకా 15లోని తప్పిపోయిన కుమారునికి తెలుసు. దేవుడు అతని యింటను, దూరదేశమందును, తిరిగి యింటి వద్దను ప్రేమించాడు. సమస్య లేక ప్రశ్న ప్రేమది కాదు. షరత్తులు లేకుండ ప్రేమించడం అనేది సార్వత్రికత్వం (వారు ఎలా జీవించినా దేవునికి ఎలా ప్రత్యుత్తరమిచ్చినా అందరు రక్షింపబడతారనేది ఈ సిద్ధాంతం). దేవుడు వెలుగైయున్నాడు (1 యోహాను 1:5). వెలుగునకు చీకటితో పొత్తు ఉండదు. సాతానుతో క్రీస్తు భోజనపు బల్లవద్ద నీవు కూర్చుండలేవు (1 కొరింథీ. 10:21). క్రీస్తుతో బెలియాలుకు సంబంధం లేదు (2 కొరింథీ. 6:14–16). మనం వెలుగులో నడిచినప్పుడు మాత్రమే సహవాసం కుదురుతుంది (1 యోహాను 1:7). సిలువచెంత తప్ప దేవుడు మనలను అంగీకరించడమో క్షమించడమో జరగదు. క్రీస్తు యొక్క సిలువ అవసరమైతే, అప్పుడు మన సిలువ అవసరమైయుంటుంది. దేవుని కృప అయోగ్యులకేగాని, అయితే షరత్తులమీద యివ్వబడుతుంది.

దేవుని వాగ్దానాలన్నీ షరత్తులతో కూడినవే. ఒక దానమునకు (2 కొరింథీ. 9:15) రెండు సంగతులు కావాలి: (1) ఇచ్చేవాడు మరియు (2) పుచ్చుకునేవాడు. ఇద్దరు! తీసికొననివానికి నీవు ఏమీ యియ్యలేవు. దానము యోగ్యతను చూడదు. దానము స్వీకరించబడాలి. మనం ఏమైయున్నామో దాన్నిబట్టి దేవుడు మనలను ప్రేమించడు; మనమేమైయున్నప్పటికినీ ఆయన మనలను ప్రేమిస్తాడు. దేవుడు అందరికి రక్షణను ప్రసాదింపగోరాడు (2 పేతురు 3:9; 1 తిమోతి 2:4). ఏదియేలాగున్నా, దేవుడు రక్షణను మనమీద బలవంతం చేయడు. "అవును" అనే ఒకదానిలో "కాదు" అనేది ఉంది; "కాదు" అనే ఒకదానిలో "అవును" అనేది ఉంటుంది. మనం దాన్ని సంపాదించుకోలేము కాని, దాన్ని నిరాకరించగలం. కృప అత్యధికంగా సరళమైనది, పూర్ణంగా నమ్మశక్యంకానిది, తార్కిక విరుద్ధమైన ప్రజ్ఞగలది ... మరియు షరత్తులతో కూడినది! యేసును నీ కొరకు వ్యర్థంగా మృతినొందనీయ్యకు! మనం ఆయనను చేయనియ్యము గనుక దేవుడు మనకొరకు కొన్ని పనులు చేయలేడు. మనం ఆయనకు చెవియొగ్గేవరకు ఆయన మనతో మాట్లాడలేడు. దేవుని కృపకు అనుదినం ప్రత్యుత్తరమిమ్ము.

## వచ్చి, నాతో నడువుము.

> "ప్రేమలో భయముండదు, అంతేకాదు; పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును; భయము దండనతో కూడినది; భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడు కాడు. ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" (1 యోహాను 4:18, 19).

## విశ్వాసమనునది ...

... చీకటిలో గంతులువేయడమో కాదు
మర్మయోగపు అనుభవం కాదు
ఎవరో ఒకరితో ... నిర్వచింపజాలని ఎదుర్కోలు కాదుగాని
క్రీస్తు అను ఒక వ్యక్తిలో తన్ను తాను వివరించుకున్నవానియందును,
బైబిలు అనే ఒక చారిత్రక రికార్డునందు నమ్మికయుంచడమునై ఉన్నది.[2]

సూచనలు

[1]Michael P. Green, ed., *Illustrations for Biblical Preaching,* (Grand Rapids, Mich.: Baker Book House, 1989), 377. [2]Pamela Reeve, *Faith is* ... (Sisters, Oreg.: Multnomah Books, 1994), n.p.